## రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాధితుడికి పరామర్శించిన సీతక్క

**ప్రజాపక్షం/ఏటూరు నాగారం:** ఏటూరునాగారం మండల కేంద్రంలోని ముళ్లకట్ట గ్రామానికి చెందిన చింత మోహన్ రావు ఫీల్డ్ అసిస్టెంట్ ఇటీవల రోడ్ ప్రమాదంలో గాయపడగా గురువారం చింత మోహన్ రావు ని పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖమాత్యులు ధనసరి అనసూయ సీతక్క పరామర్శించి కాంగ్రెస్ పార్టీ తరుపున అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడకుల అశోక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న.నాయకులు ఎర్రబెల్లి మనోజ్, మండలఅధ్యక్షులు చిటమట రఘు, నాయకులు, అయూబ్, ఎల్లయ్య, గద్దల నవీన్, రాధిక, గ్రామ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శుక్రవారం | 29 మార్చి, 2024 | పేజీలు : 06


# రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేటీఆర్‌పై ఫిర్యాదు

**ప్రజాపక్షం/హన్మకొండ ప్రతినిధి :** సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి కేటిఆర్‌పై కాంగ్రెస్ నాయకులు హన్మకొండ పోలీస్ స్టేషన్‌లో గురువారం ఫిర్యాదు చేశారు. గత మూడు రోజుల నుండి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు వివాదస్పదమైన ఆరోపణలు చేస్తున్నందుకు నిరసనగా టీపీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి హన్మకొండ పోలీస్ స్టేషన్‌లో గురువారం కేటిఆర్‌పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బత్తిని శ్రీనివాస్ మాట్లాడుతూ 2500 కోట్ల రూపాయలు కాంట్రాక్టర్ల, బిల్డర్ల వద్ద వసూలు చేసి డిల్లీకి పంపించారని, అబద్దాలు ప్రచారం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వ్యక్తిగతంగా పరువు ప్రతిష్టలకు భంగం కలిగిస్తున్నారని అన్నారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని లోక్‌సభా ఎన్నికల అనంతరం బీజేపిలోకి వెలుతారని మాట్లడుతూ ప్రజలకు తప్పుడు సంకేతాలు ఇస్తూ అయోమయానికి గురిచేస్తున్నారని, తద్వరా కాంగ్రెస్ పార్టీకి నష్టం చేయాలని చూస్తున్నారని, ఎటువంటి ఆదరాలు లేకుండ తప్పుడు ఆరోపణలు చేస్తున్న కేటిఆర్‌పై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి ఈవి శ్రీనివస్ రావు, కార్పోరేటర్లు, తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, జక్కుల వెంకటేశ్వర్లు, సయ్యద్ విజయశ్రీ రజాలి, సీనియర్ నాయకులు నాయిని లక్ష్మారెడ్డి, బంక సంపత్, లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు తోట వెంకట రాజ్ కుమార్, నాయకులు తొగరు జగన్‌మోహన్ రెడ్డి, రావుల శ్రీనివాస్ రెడ్డి, యూత్ నయకులు అలువాల కార్తీక్, ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు పల్లకొండ సతీష్, కుమార్ యాదవ్, గాండ్ల శ్రవంతి,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ తీగలు తగిలి వ్యక్తికి తీవ్ర గాయాలు



**ప్రజాపక్షం/వాజేడు:** మొక్కజొన్న పంట రక్షణ కోసం అమర్చిన విద్యుత్ తీగలు తగిలి వ్యక్తికి తీవ్రగాయాలైన సంఘటన వాజేడు మండలంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ములుగు జిల్లా వాజేడు మండలం చెరుకూరు గ్రామంలో అమ్మమ్మ వలన నివాసం నందు ఉంటున్న ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామానికి చెందిన ఇట్టం అభినయ్(18) తండ్రి నరేష్ కుటుంబం గత కొంత కాలంగా చెరుకూరు గ్రామంలోనే ఉంటూ జీవనం కొనసాగిస్తున్నారు. ఇటీవలే అభినయ్ ఇంటర్ పరీక్షలను పూర్తి చేసుకొని హాస్టల్ నుండి ఇంటికి వచ్చాడు. ఉపాధి కొరకు బుధవారం రాత్రి వేళల్లో ఇసుక తోలకానికి వెళ్లే క్రమంలో ట్రాక్టర్ రోడ్లు ప్రక్కన నిలిపి వేసి మల విసర్జనకు వెళ్ళిన సమయంలో కన్నెబోయిన సమ్మక్క అనే రైతు అడవి జంతువుల నుండి పంట చేను రక్షణ కోసం అమర్చిన త్రిఫేజ్ లైన్ విద్యుత్ తీగలకు తగిలి విద్యుత్ ఘాతానికి గురి అవ్వడంతో అది గమనించిన అతనితో ఉన్న మరొక స్నేహితుడు తల్లిదండ్రులకు సమాచారం అందించడంతో తల్లిదండ్రులు విద్యుద్ఘాతాతంలో తీవ్ర గాయాలయ్యి కొట్టు మిట్టాడుతున్న బాలుడిని రక్షించి అంబులెన్స్‌లో మెరుగైన వైద్యం కోసం వరంగల్ మాక్స్ కేర్ హాస్పటల్‌కు తరలించారు. ఒక వైపు పోలీస్‌శాఖ, విద్యుత్ శాఖ అడవి జంతువుల కోసం విద్యుత్ తీగలు అమర్చరాదని ప్రకటనలు చేస్తూ రైతులకు అవగాహన కల్పించినప్పటికి పట్టించుకోవడం లేదని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన ఫలితం లేకుండా పోతుందని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ విద్యుద్ఘాతంలో ప్రమాదం జరిగిన అభినయ్ తల్లిదండ్రులు తీవ్రంగా రోదిస్తూ ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.



## రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :** మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రంలో ఉన్న శ్రీ సత్య సాయి రైస్ మిల్, శ్రీధర్ ఇండస్ట్రీస్ ను గురువారం మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మిల్లర్లూ బియ్యం డెలివేరి,యాసంగి రబి 2022/23 ధాన్యం వెనువెంటనే అప్పగించాలని వానాకాలం దాన్యం బియ్యం అప్పగించాలని, టెండర్ పూర్తి అయిన యాసంగి రబి 202223 ధాన్యం వెనువెంటనే పూర్తి చేసి ఇవ్వాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో పౌరసరఫరాల శాఖ పనితీరు ఆదర్శనీయంగా ఉండాలని రబి 2021/22. ఖరీవ్ 2021/22 ధాన్యం బియ్యం అప్పగింతలు పెండింగ్ ఉన్న మిల్లర్లు ఏప్రిల్ 30 తారీకు 2024 లోగా డెలివరి పూర్తి చేయాలని, అప్పటికి పెండింగ్ ఉన్న మిల్లర్ల పై కఠిన చర్యలకు ఆదేశాలు జారీ చేస్తామని హెచ్చరించారు. బియ్యం డెలివరి లో జిల్లాను ముందు వరుసలో నిలపాలని సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్, సివిల్ సప్లీస్ హరికృష్ణ, ప్రణిత ,సాదిక్ తదితరులు ఉన్నారు.



## విధుల పట్ల నిర్లక్ష్యం వహించవద్దు : డిఎంహెచ్ఓ



**ప్రజాపక్షం/జఫర్గఢ్ :** జఫర్గడ్ వైద్యులు విధుల పట్ల నిర్లక్ష్యం వహించవద్దని జనగామ డిఎంహెచ్ఓ హరీష్ రాజ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సామాజిక ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను హాస్పిటల్లోని థియేటర్లను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ హాస్పటల్ కి వచ్చే రోగులకు పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేయాలని సూచించారు. ఎవరు సైతం విధుల పట్ల నిర్లక్ష్యం వహించవద్దని క్రమం తప్పకుండా ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. సీజనల్గా వచ్చి రోగాల పట్ల అప్రమత్తంగా ఉండి ప్రజలకు తగిన సలహాలు ఇవ్వాలని అన్నారు. అదేవిధంగా సబ్ సెంటర్కు శాశ్వత భవనాలు నిర్మించాలని డిఎంహెచ్వో ను వైద్యులు కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విష్ణు, డాక్టర్ రజిని, డాక్టర్ శశికళ, డాక్టర్ ప్రభాకర్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## న్యాయవాదుల సంఘం డైరీ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/తొర్రూరుః** మహబాదు జిల్లా తొర్రూరు న్యాయవాదుల సంఘం ఆద్వర్యంలో గురువారం నూతన డైరీని ఆవిష్కరించారు. ఈకార్యక్రమానికి న్యాయవాదుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మనబోయిన మహేందర్ హాజరై మాట్లాడుతూ సంఘం ఆద్వర్యంలో నూతన డైరీని ఆవిష్కరించుకోవడం సంతోషంగా ఉందని, మునుముందు కూడా సంఘం ఐక్యంగా ఉంటూ సంఘం బలోపేతం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. సంఘంలో పనిచేస్తూ వృత్తిపై మక్కువ, ఆసక్తిని పెంచుకోవాలన్నారు. ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించడంలో న్యాయవాదులు ముందుండాలన్నారు. ఈకార్యక్రమంలో న్యాయవాదులు గోపాల్, రామకృష్ణ, అశోక్, ఎల్లేష్, సైదులు, నాగరాజు, పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన ఎంఎల్ఏ



**ప్రజాపక్షం/ఖానాపూర్ః** మండలంలోని రాగంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బొమ్మరబోయిన మహేష్ స్వప్న దంపతుల కూతురి జిజ్ఞాస జన్మదిన వేడుకలలో నర్సంపేట ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి గురువారం ముఖ్య అతిధిగా హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఖానాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శాఖమూరి హరిబాబు, మాజీ జడ్పిటిసి ఎడ్ల జగన్మోహన్రెడ్డి, నర్సంపేట కార్పొరేటర్ ఓర్సు తిరుపతి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తక్కళ్ళపల్లి రవీందర్రావు, మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు ఎలగందుల రాజు, కావేటి రమేష్, బొమ్మరిబోయిన నరసయ్య, బొమ్మరబోయిన సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని చదువుకోవాలి




**ప్రజాపక్షం/తొర్రూరుః** విద్యార్థులు చిన్నతనం నుండే ఒక లక్ష్యాన్ని ఎంచుకొని చదువుకోవాలని లీడ్ బ్యాంకు మేనేజర్ మూర్తి అన్నారు. ఫిబ్రవరి 26 నుండి మార్చి 1 వరకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల సందర్భంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆద్వర్యంలో జిల్లా స్థాయి నినాదాలు పోటీలలో చెర్లపాలెం విద్యార్థి వర్షకు ప్రథమ స్థానం వచ్చిన సందర్భంగా గురువారం మండలంలోని చెర్లపాలెం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అథిధిగా పాల్గొని మాట్లాడుతూ గ్రామీణ స్థాయి విద్యార్థులలో తెలివికి కొదవ లేదని, వారిని మంచి మార్గంలో పయనించే విధంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చూడాలన్నారు. పాఠశాల ఉపాధ్యాయురాలు ఎంఎస్ బాను ప్రోత్సాహంతో పొదుపు చక్ర వడ్డీల శక్తి అనే అంశంపై నినాదాలు రాసినందుకు గాను ప్రథమ బహుమతి వచ్చిందన్నారు. ఈసందర్భంగా వర్షకు రూ. 2వేలు నగదు బహుమతి అందించారు. ఈకార్యక్రమంలో హెచ్ఎం మహంకాళి బుచ్చయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు మాయం..

**ప్రజాపక్షం/బెజ్జంకి:** ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయాన్ని కొందరు వ్యక్తులు మూకుమ్మడిగా మాయం చేసిన ఘటన మంగళవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.మండల పరిధిలోని పోతారం,తోటపల్లి గ్రామాలకు చెందిన కొంత మంది వ్యక్తులు అనారోగ్య సమస్యలతో శాస్త్ర చికిత్స చేయించుకున్న అనంతరం గత ప్రభుత్వంలో ప్రభుత్వం నుండి అందించే ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) పథకానికి తన మెడికల్ బిల్లులను అప్పటి మంత్రి ప్రస్తుత ఎంఎల్ఏ తన్నీరు హరీష్ రావు క్యాంపు కార్యాలయంలో దరఖాస్తు చేసుకోగా కాల క్రమేన ఇటీవల హైదరాబాద్లోని జూబ్లీహిల్స్ పోలీష్ స్టేషన్ నుండి సదరు భాధితులకు ఫోన్ చేసి వ్యక్తిగత సమాచారంతో పోలీస్టేషన్కు రావాలని కోరగా భాధితులు సైబర్ నేరగాళ్ల పనేమోనని నమ్మకపోవడంతో సదరు పోలీస్టేషన్ నుండి ఓ ప్రముఖ ప్రజాప్రతినిధి కాల్ చేసి తమకు సంబంధించిన సీఎంఆర్ఎఫ్ చెక్కులు మిస్సయ్యాయనిస్టేషన్కు వచ్చి పిర్యాదు చేయాలని సూచించడంతో భాధితులు హుటహుటిన జూబ్లీహిల్స్ పోలీస్టేషన్కు వెళ్లగా వ్యక్తిగత సమాచారం సేకరించి పోలీసులు గతంలో మాజీమంత్రి వ్యక్తిగత సహాయకుడిగా పని చేసిన కె. నరేష్ అనే వ్యక్తి కొంతమంది కేటుగాళ్లతో చెక్కులను మాయం చేసి భాధితుల ఇంటి పేరుకు సరిపోయే పేరుతో ఉన్న వ్యక్తులకు నయానో భయానో ముట్టజెప్పి సీఎంఆర్ఎఫ్ చెక్కులను డ్రా చేసుకున్నాడని చెప్పడంతో కంగుతిన్నారు.మండలోని ఓ గ్రామానికి చెందిన వ్యక్తి 24 వేల చెక్కును గోదావరి ఖనిలోని ధర్మపురి రాజు అనే పేరుపై డ్రా అయినట్లు పోలీసులు తెలిపారని భాధితుడు వివరించాడు. ఆసుపత్రిలో వేలకు వేలు బిల్లులు చెల్లించి ఎంతో కొంత ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందని కొండంత ఆశతో ఎదురు చూస్తుంటే కేటుగాళ్లు చెక్కులను మాయం చేయడంపై భాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## గ్రామాలలో వారం వారం చిట్టీలు



**ప్రజాపక్షం/నెక్కొండః** ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య ఆనాటి పరిస్థితుల దృశ్య షేర్ మొలస్పందన, పేర్లతో గ్రామాలలో వారం వారం చిట్టీలు నడిపే సంస్థలను నిషేధించే జీవో తెచ్చారు. ఆనాటి పరిస్థితులలో రాష్ట్రంలో వారం వారం చిట్టీలు చెల్లించలేక వందలాది మంది ఆత్మహత్య చేసుకున్న సంఘటనలను దృష్టిలో పెట్టుకొని నాటి ప్రభుత్వం ఆ జీవ తెచ్చింది. కానీ ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలో మరల గ్రామాలలో చాప క్రింద నీరుల ఆ సంస్థలో కొత్త పేర్లతో బంధన్ అనే పేరుతో గ్రామాలలో వారు వారం వారం చిట్టీలను కొనసాగిస్తున్నారు. పత్రికా విలేకరులు వారిని అడిగితే మాకు ప్రభుత్వం అనుమతించిందంటు భూకాయిస్తున్నారు. ప్రస్తుతం ఇచ్చిన పత్రాలు చూపెట్టకుంటే చూపెట్టడం లేదు. స్థానిక అధికారులకు సైతం వారు ఇదే సమాధానం చెబుతున్నారు. జిల్లా స్థాయి అధికారులు వెంటనే స్పందించి భవిష్యత్తులో జరగబోయే ప్రాణ, ఆస్తి, నష్ట నివారణకు వారిపై చర్యలు తీసుకొని ఈ సంస్థలను కట్టడి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు ప్రభుత్వాన్ని ప్రభుత్వ అధికారులను కోరుతున్నారు. జిల్లా స్థాయి అధికాకరులు స్పందించని ఎడల గ్రామాల్లో బాధితులు బంధన్ నిర్వాహకులపై భౌతిక దాడులు చేసే ప్రమాదం ఉంచి ఉంది.

## నా నియమకాన్ని తిరస్కరిస్తున్నాను...సొంటిరెడ్డి


TELANGANA PRADESH CONGRESS COMMITTEE (TPCC)

Prof. Katthi Venkata Swamy
Spokesperson

Gandhi Bhavan
Nampally, Hyderabad

AICC Spokesperson and TPCC Media Communications Incharge Smt. Sujatha Paul ji has approved the proposals of DCC President of Warangal District for the appointments of Spokespersons of Warangal DCC and Wardannapet, Parkal and Narsampet Legislative Assembly Constituencies (LAC)

| Name | Designation | Phone |
|---|---|---|
| Ravula Srinivas Reddy | DCC Spokesperson | 9849251196 |
| Nimmani Shekar Rao | DCC Spokesperson | 9440557057 |
| Takkallapalli Ravinder Rao | DCC Spokesperson | 9440107213 |
| Chada Komura Reddy | Parkal LAC Spokesperson | 9949892128 |
| Jangam Ramesh | Parkal LAC Spokesperson | 9676787004 |
| Sonti Rajeeth Reddy | Narsampet LAC Spokesperson | 9885845979 |
| Barla Sahadev | Wardannapet LAC Spokesperson | 8374190506 |

Approved
Sujata Paul

Yours faithfully,
(Prof. K. VENKATA SWAMY)
Incharge, Warangal Parliament

Copy to
TPCC Office (for information)
DCC President, Warangal District.

Resi: H.No.2-3-42, Flat No.115, Vijayadurga Nilayam, Happy Homes, Quadribagh, Amberpet, Hyderabad-500044. Mobile: 9246152494, e-mail: profkatthi@gamil.com



**ప్రజాపక్షం/నెక్కొండః** నర్సంపేట కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా నా అనుమతి అభిప్రాయం తెలుసుకోకుండా నియమించడాన్ని సున్నితంగా తిరస్కరిస్తున్నారని టిపిసిసి సభ్యుడు దొర్నకల్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ సొంటిరెడ్డి రంజిత్రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కత్తి వెంకటస్వామి పార్టీ పేరు చెప్పుకొని పబ్బం గడిపే వ్యక్తి అని జిల్లాతో సంబంధం లేని వాడని అతని చర్యల వలన గతంలో పార్టీ చాలా మూల్యం చెల్లించిందని నన్ను అధికార ప్రతినిధిగా నియమించే అధికారం కత్తి వెంకటస్వామి లేదన్నారు. వరంగల్ జిల్లా అధికార ప్రతినిధులుగా నియమకాన్ని విడుదల చేయడాన్ని నేను ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇలాంటి వారికి రాష్ట్ర పార్టీ బాధ్యతలు ఇవ్వకూడదేమోనని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. బాధ్యత గల వారిని పార్టీ కోసం కృషి చేసే వారిని పనిచేసే వారికి ఇలాంటి బాధ్యతలు పార్టీ ఇచ్చి ఉంటే బాగుంటుందని ఇలాంటి వారికి ఇవ్వకూడదని రాష్ట్ర పార్టీకి సూచించారు.

## పదవి బాధ్యతలు స్వీకరించిన దేవాలయ ఇఒ



**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** మండలంలోని జీడికల్ గ్రామంలో గల శ్రీజీడికంటి వీరాచల రామచంద్రస్వామి దేవాలయానికి, బచ్చన్నపేట మండలంలోని కొడవటూర్ సిద్దులగుట్ట దేవస్థానానికి దేవాలయ ఈవో వంశి పదవి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధి కోసం కృషి చేస్తానని, దేవాలయాలకు వచ్చే భక్తులకు సరైన సౌకర్యాలు కల్పిస్తానని వారు తెలిపారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా చంద్రరుషి



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** జనగామ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వై చంద్రరుషి ఎన్నికయ్యారు. జనగామ కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికలుగు గురువారం జరిగాయి. వై చంద్రరుషికి అత్యధిక ఓట్లు రావడంతో అధ్యక్షులుగా గెలుపొందారు. ఉపాధ్యక్షులుగా ఎన్ బాలకిషన్, జనరల్ సెక్రెటరిగా ఎన్ సిద్దులు ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలకు చీఫ్ ఎలక్షన్ అధికారిగా అడ్వకేట్ శ్రీరాం శ్రీనివాస్, సహాయ ఎన్నికల అధికారులుగా పాలకుర్తి రామక్రిష్ట, ఆకుల శ్రీనివాస్లు వ్యవహరించారు. గెలుపొందిన చంద్రరుషిని పలువురు అభినందించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/గణపురం :** గణపురం మండలంలోని గాంధీనగర్ గ్రామ మాజీ సర్పంచ్,కర్కపల్లి ఎంపీటీసీ మారగాని సరస్వతిశ్రీనివాస్ గార్ల కనిష్ట పుత్రిక వివాహ మహోత్సవానికి హాజరై, నూతన వధూవరులు హరిరాహుల్, గణపురం వాస్తవ్యులు మార్క రమేష్ భద్రమ్మ ప్రథమ పుత్రుడి వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులు ప్రేమ్ కిషోర్ గౌడ్ రవళి ను భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మోతే కర్ణాకర్ రెడ్డి,భూపాలపల్లి మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహా రావు, మాజీ పిఎసిఎస్ ఛైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, ఎంపీటీసీ మంద అశోక్ రెడ్డి, బైరాగాని కుమారస్వామి, బొట్ల స్వామి, ఆవుల రవి, గాజర్ల చింటు, హఫీజ్, మార్క సాయి, తదితరులు పాల్గొన్నారు.

## పలు వివాహాది వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/గణపురం :** జయశంకర్ జిల్లా భూపాలపల్లి నియోజకవర్గంలోని పలు గ్రామాలలో వేడుకలకు హాజరైన భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, గణపురం మండల పరిధిలోని బసవరాజు పల్లి గ్రామానికి చెందిన శ్రీరామోజు రవి సోదరుడి వివాహానికి హాజరై ఇరువురికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సైన్లతిరుపతి, కట్ల మల్లయ్య గ్రామ కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ముమ్మరంగ తనిఖీలు



**ప్రజాపక్షం/గోవిందరావుపేటః** గోవిందరావుపేట మండలంలో ఎన్నికల కోడ్ వలన ముందస్తు చర్యల్లో భాగంగా పస్రా ఎస్ఐ కమలాకర్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ గురువారం చల్వాయి గ్రామ శివారులో ముమ్మరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కమలాకర్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ విధించడం వలన, ఛత్తీస్గడ్లో జరిగిన ఎన్కౌంటర్ వలన అపరిచిత వ్యక్తులను గుర్తించడంలో భాగంగా గురువారం వాహనాల తనిఖీలు చేయడం జరుగుతుందని అనుమానితులను, పేపర్ సరిగా లేని వాహనాలను గుర్తించడం కొరకై తనిఖీ చేస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్శాఖ సిబ్బంది మధు, అశోక్, ఏఎస్ఐ నరోత్తమరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ చంద్రమౌళీశ్వర విగ్రహ ప్రతిష్టా మహోత్సవం



**ప్రజాపక్షం/గజ్వేల్:** ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రంలో శ్రీ పరివార సమేత శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టా మహోత్సవం గురువారం అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ వ్యవస్థాపక చైర్మన్, బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నేతృత్వంలో వేద పండితుల మంత్రోశ్చరణల మధ్య శ్రీ గురుమదనానంద పీఠాధిపతి శ్రీ మాధవానంద సరస్వతి స్వామి కరకమలములచే ప్రతిష్టా మహోత్సవం ఘనంగా నిర్వహించారు. కాగా శ్రీ క్షేత్రం పీఠాధిపతి శ్రీ మధుసూదనానంద తీర్థ స్వామీజీ ఉత్సవానికి అంకురార్పణ చేయగా, బ్రహ్మశ్రీ నరసింహమూర్తి, బ్రహ్మశ్రీ ఉమామహేశ్వర శర్మ వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. కాగా మొదటగా క్షేత్రంలో యాగశాల ప్రవేశము, స్థాపిత దేవతా పూజలు, గర్తన్యాసము, స్వాతి నక్షత్ర యుక్త మేషలగ్న శుభాంశ సుమూహూర్తమున యంత్ర మూర్తి ప్రతిష్ట మహోత్సవం, కలాన్యాంస, ప్రాణ ప్రతిష్ట, బలి ప్రధాంన, పూర్ణాహుతి, అవబృత స్నానం, ఆశీర్వచంన, నీరాజనం తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించగా, ఆలయ నిర్మాణదాత అనిల్ గుప్త, అర్చన గుప్త దంపతులను సిద్ధాంతి చంద్రశేఖర శర్మ నేతృత్వంలో ఆలయ కమిటీ ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో శ్రీ



సంతాన మల్లికార్జున క్షేత్ర వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ డాక్టర్ చెప్పెల హరినాథ శర్మ, కమిటీ సభ్యులు బ్రహ్మశ్రీ యాయవరం రాజశేఖర శర్మ, దాచేపల్లి వెంకటకృష్ణ, బొమ్మిడాల సత్యనారాయణ, ఇర్రి మల్లారెడ్డి, బెజగాం వాసుగుప్త, గంగిశెట్టి సుధాకర్ గుప్త, గంగా శ్రీనివాస్ గుప్త, వేద గురువులు గుండేశ్వర శర్మ, నాగ రాజ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పుట్టపాక రవి



**ప్రజాపక్షం / నర్సంపేట :** నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా పుట్టపాక రవి ఏకగ్రీవంగా ఎన్నికైన్నారు. నర్సంపేట బార్ అసోసియేషన్ 202425 సంవత్సరం కోసం గురువారం ఎన్నికలను నిర్వహించారు. ఎన్నికల అధికారిగా సినియర్ న్యాయవాది అంబటి శ్రీనివాస్ వ్యవహరించారు. ఈ సందర్బాంగా శ్రీనివాస్ మాట్లాడుతూ అధ్యక్షునిగా పుట్టపాక రవి, ఉపాధ్యాక్షునిగా కోంగిరి రాజు, ప్రధాన కార్యదర్శిగా శిలువెరు కిరణ్‌కుమార్, సంయుక్త కార్యదర్శిలుగా బోట్ల పవన్, నాగుల రమేష్, కంసానీ అశోక్, కోశాధికారిగా పోనుగోటి అజయ్‌చ కార్యవర్గ సభ్యులుగా తిరుమల్ చౌహాన్, బొద్దుపెల్లి అజయ్, మాంకాలి ప్రభాకర్, సందగిరీ రజినీకాంత్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు శ్రీనివాస్ తెలిపారు.

## సీతానగర్ తండాలో తాగునీటి ఎద్దడి



**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** మండల పరిధిలోని సీతానగర్ గ్రామ పంచాయతీ తండాలో మంచినీటి సమస్య తాండ వాసుల దాహార్తిని తీర్చి త్రాగునీరు సక్రమంగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని బిజెపి జిల్లా నాయకులు, అల్లాదుర్గం అసెంబ్లీ సాధన కమిటీ అధ్యక్షులు బ్రహ్మం కోరారు. ఈ సందర్భంగా గురువారం సీతానగర్ తండా ను సందర్శించి తాండవవాసులు పడుతున్న ఇబ్బందులు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత నెల రోజులుగా మంచినీటి సమస్యతో ప్రజలు అల్లాడుతున్నారని, మిషన్ భగీరథ ట్యాంక్ ఉన్నప్పటికీ దాని ద్వారా చుక్క నీరు అందడం లేదని, సుమారు 250 జనాభా గల తాండ పట్ల క్షేత్రస్థాయి అధికారులు సరైన ఏర్పాట్లు చేయడం లేదని త్రాగునీరు కోసం బోరు బావుల వద్దకు వెళ్లి త్రాగునీరు తెచ్చుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటింటికి మిషన్ భగీరథ ద్వారా నీరు అందుతుందని ప్రభుత్వం చెప్పుకుంటున్న క్షేత్రస్థాయిలో కొందరి అధికారుల నిర్లక్ష్యం వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని దీనిపై ఉన్నతాధికారులు నిర్లక్ష్యంగా ఉన్న వారిపై చర్యలు తీసుకోవాలని, మిషన్ భగీరథ డిఇ, తో సమస్య పరిష్కరించాలని మాట్లాడారు, అనంతరం స్థానిక ఎంపీడీవో శంకర్ కు త్రాగు నీరు అందించేలా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. సమస్య పరిష్కారం కాకపోతే జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు గోపాల్, సంతోష్ ఉన్నారు.

## పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నా.. చేనేతకు విశేష ప్రాచుర్యం



**ప్రజాపక్షం/గజ్వేల్:** గజ్వేల్ ఆర్ అండ్ ఆర్ కాలనీ వేములఘాట్ లో గురువారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో చేనేత విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు డాక్టర్ కస్తూరి సతీష్, గజ్వేల్ పద్మశాలి సంఘం అధ్యక్షులు దుర్గా ప్రసాద్, వేముల ఘట్ మాజీ ఉప సర్పంచ్ బాలకిషన్ గుప్త మాట్లాడుతూ చేనేత విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని, వ్యవసాయం తర్వాత చేనేత వృత్తికి విశేష ప్రాధాన్యత ఉందని తెలిపారు. పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నప్పటికీ కులవృత్తుల ప్రోత్సహించే క్రమంలో పద్మశాలిలు సంఘటిత పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సమాజానికి చేనేత విగ్రహ ఆవిష్కరణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు శ్రీనివాస్, పద్మశాలి యువజన అధ్యక్షులు ప్రేమ్ కుమార్, నాగరాజు నేత, ఎల్లం రాజు, లక్ష్మణ్, సత్యనారాయణ, తుమ్మ నర్సింలు, గాడిపల్లి బలరాం, హనుమాన్ దాస్, విలాస్, వెంకటేష్, తిరుపతి, నరేష్, అరుణ్, పెంటయ్య, జనార్ధన్ పాల్గొన్నారు.

## కొండపాక ఎంపీపీపై నెగ్గిన అవిశ్వాసం




**ప్రజాపక్షం/కొండపాక:** కొండపాక మండల పరిషత్ అధ్యక్ష పీఠానికి ఎంపిటీసీలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. బుధవారం మండల కేంద్రంలోని సమీకృత కార్యాలయ సముదాయ భవన సమావేశ మందిరంలో ఆర్డిఓ బన్సీలాల్ అధ్యక్షతన అవిశ్వాస పరీక్షను నిర్వహించారు. ఎంపీపీ సుగుణ పదవిచ్యుతురాలైనది.13 ఎంపీటీసీ స్థానాలకు 9 మంది అవిశ్వాసానికి మద్దతుగా ఓటేశారు.ఈ సందర్భంగా ఆర్డిఓ మాట్లాడుతూ అవిశ్వాసం నెగ్గిన విషయాన్ని నివేదిక ద్వారా ఉన్నతాధికారులకు తెలియజేస్తామన్నారు.ఈ నెల 30న ఉపాధ్యక్ష పదవికి నోటిసులు ఇచ్చిన అవిశ్వాసానికి పరీక్ష నిర్వహిస్తామని తెలిపారు. డిసిసి అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపిటీసీలు గురజాడ బాలాజీ, నందాల శ్రీనివాస్, ప్రణవి, చింతల సాయిబాబా, పిల్లి శీరీష, సాయి, యాదగిరి, ఆంజనేయులు, లక్ష్మీ , అనసూయ, వాసరి లింగారావు, మంచాల శ్రీనివాస్, అనంతల నరేందర్, మల్లేశం, మల్లికార్జున్, శివ, మధుసూదన్, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హైస్కూల్‌కు ప్రహరీ గోడ నిర్మించాలి



**ప్రజాపక్షం/నిజాంపేట:** గతంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా నిజాంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్ కు దాదాపు 21 లక్షల రూపాయలను మంజూరు చేయడం జరిగిందని వాటి పనులను నేటికీ మొదలు పెట్టకపోవడం ఏమిటని గ్రామస్తులు వాపోతున్నారు. హై స్కూల్ కు ప్రహరీ గోడ లేక స్కూల్ లోపలికి పందులు కుక్కలు జంతువులు విపరీతంగా వచ్చి అశుభ్రతకు కారణం అవుతున్నాయి. డైనింగ్ హాలు, కిచెన్, కరెంటు వైర్ ఫిట్టింగ్, ప్రహరి గోడ నిర్మించాలని ప్రభుత్వము 21 లక్షలు కేటాయించడం జరిగిందని ప్రస్తుతము కేవలము కరెంటు ఫిట్టింగ్ మాత్రమే చేయడం జరిగిందని మిగతా పనులు చేయలేదని పలువురు వాపోతున్నారు. విద్యార్థులు మధ్యాహ్న సమయంలో భోజనం చేసే వేళలో జంతువులు ఆటంకాలు కలిగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రహరి గోడ నిర్మించాలని గతంలో ఎన్నోసార్లు మొరపెట్టుకున్నప్పటికీ ఎవరూ పట్టించుకోలేదని కనీసం నూతనంగా ఏర్పడిన ప్రభుత్వమైన వెంటనే తగు చర్యలు తీసుకొని ప్రహరి గోడ నిర్మించేలా తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## టీ స్టాల్‌ను ప్రారంభించిన మాజీ ఎంఎల్‌ఏ



**ప్రజాపక్షం/ఖిలావరంగల్:** ఖిలా వరంగల్ మండలంలోని పెట్రోల్ పంప్ వద్ద టీ ట్యూన్స్ టీ స్టాల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా మాజీ ఎంఎల్ఏ నన్నపునేని నరేందర్ 32వ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ రవి షాపు యజమాని వేముల రాజు శ్రీలతతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలకు నాణ్యతతో కూడిన టీని అందించి నమ్మకంతో వ్యాపారాన్ని సాగించాలన్నారు. ఆయన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## మాజీ ఎంఎల్‌సిని కలిసిన ఆర్కిటెక్ ఇంజీనీర్లు



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** మండలంలోని ఓ సిటిలోని కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయానికి ప్లాన్ గీసి పార్టీ కార్యాలయం రూపు రేఖలు గీసి ప్లాన్ వేసి పార్టీ కార్యాలయం నిర్మాణానికి సహకరించిన జోగు నితిన్, మంతెన పునీత్‌కుమార్, ఆర్కిటెక్ ఇంజనీర్‌లు మాజీ ఎంఎల్‌సి కొండా మురళీధర్‌రావు గురువారం ఓ సిటీలోని కాంగ్రెస్ పార్టీ క్యాంప్ ఆఫీస్‌లో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా పద్మశాలి అధ్యక్షురాలు సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు మంతెన సునీత, కొండా మురళీతో, ఆర్కిటెక్ ఇంజనీర్‌లతో ఇతర సమస్యల గురించి చర్చిస్తూ మాట్లాడారు.

## సబ్ రిజిస్ట్రార్‌ను సన్మానించిన ముంజల భిక్షపతి



**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి:** ములుగు జిల్లా సబ్ రిజిస్ట్రార్ అధికారిగా బాధ్యతలు చేపట్టిన మెసేజ్ భాస్కర్‌ను సన్మానించిన డాక్యుమెంట్ రైటర్ గౌరవ అధ్యక్షులు ముంజల బిక్షపతి గౌడ్ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం డాక్యుమెంట్ రైటర్ ముంజల బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ సబ్ రిజిస్ట్రర్ అధికారి ప్రజల దస్తావేజులకు అందుబాటులో ఉండి సేవ చేయాలని విధులు సక్రమంగా నిర్వహించాలని ముంజల అన్నారు. ప్రజలకు ఇబ్బంది కల్గకుండా అవినీతి అక్రమాలకు పాల్పడకుండా విధులు సక్రమంగా నిర్వహించాలని డాక్యుమెంట్ రైటర్ ముంజల బిక్షపతి గౌడ్ అన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకోవాలి




**ప్రజాపక్షం/నర్సంపేట :** స్వేచ్ఛాయుత వాతావరణంలో అందరు ఓటు హక్కును వినియోగించు కోవాలని దివ్యాంగుల, సినియర్ సిటిజన్ నోడల్ అధికారి కొర్ర సారయ్య అన్నారు. ఆదర్శ మండల సమాఖ్య ఆధ్వర్యంలో గురువారం ఓటురు నమోదు కార్యక్రమన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య ఎపిఎం మహేందర్, మండల సమాఖ్య భాధ్యులు పాల్గోన్నారు.

## అవిశ్వాస తీర్మాణానికి డీసీవోకు పిర్యాదు చేసిన డైరక్టర్లు

**ప్రజాపక్షం/పాలకుర్తి:** పాలకుర్తి రైతు సేవా సహకార సంఘం బ్యాంక్ చైర్మన్ అశోక్‌రెడ్డి, వైస్ చైర్మన్ వేణులపై అవిశ్వాసానికి 9 మంది డైరక్టర్లు గురువారం జిల్లా సహకార అధికారి రాజేందర్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. అవిశ్వాస తీర్మాణానికి మద్దతుగా 9 మంది డైరక్టర్లు డీసీవోని కలిసి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో ఎడవెల్లి పుష్పలీల, ధరావత్ వాసు, చింతం వెంకన్న, గంట రామయ్య, బలుగుల స్వరూప, చిలువేరు వీరయ్య, కారుపోతుల శ్రీనివాస్, దండెబోయిన నాగమల్లు, శేఖర్‌లున్నారు.

# అరుణ వివాహానికి పుస్తె మెట్టెలు బహుకరణ



ప్రజాపక్షం/శివ్వంపేట : శివంపేట మండల పరిధి లోని పిల్లుట్ల గ్రామానికి చెందిన మంగలి బలరాములు పద్మ కూతురు అరుణ వివాహానికి ప్రముఖ సంఘ సేవకులు జాతీయ సేవారత్న అవార్డుగ్రహీత . శివంపేట్ మండల్ టిఆర్ఎస్ పార్టీ కోశాధికారి బండారి సంతోష గంగాధర్ పుస్తె మెట్టలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో బిజిఆర్ యువసేన అధ్యక్షుడు కుమ్మరి నాగరాజు, మెదక్ జిల్లా నాయిని బ్రహ్మం సంఘం అధ్యక్షుడు మంగలి స్వామి, నర్సాపూర్ లాయర్ జాఫర్, బోరబండ మంగలి మల్లయ్య, మంగలి వెంకట్ నారాయణ, మంగలి వెంకటేశం, మంగలి శ్రీను, మంగలి అశోక్, బండారి ప్రవీణ్, సంతోష్, పెద్దపులి సతీష్, బండారి క్రాంతి, పవన్, మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి..



ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్: సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఏప్రిల్ 3,4 తేదీలలో జరిగే ఎస్ఎఫ్ఐ 5వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ తెలిపారు. గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ముందు మహాసభల వాల్ పోస్టర్లను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారమే ద్యేయంగా ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం పనిచేస్తుందని,గత సంవత్సరం నుండి నేటి వరకు విద్యారంగ సమస్యల పోరాటాలపైన సమీక్ష నిర్వహించి భవిష్యత పోరాటాలకు నాంది పలకడం కోసమే ఈ మహాసభలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొండం సంజీవ్, నాయకులు వేణు, రవి, ఆకాంక్ష, యశ్వంత్, అభిషేక్ ,వంశీ, అనుప్రియ తదితరులు పాల్గొన్నారు.

# నగదు తరలింపుపై ప్రత్యేక నిఘా




ప్రజాపక్షం/జగదేవ్‌పూర్: పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా జిల్లా బార్డర్ చెక్ పోస్టుల వద్ద నగదు తరలింపుపై ప్రత్యేక నిఘా ఉంచాలని గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్‌రెడ్డి సూచించారు. గురువారం జగదేవ్‌పూర్‌లో ఏర్పాటు చేసిన చెక్ పోస్టును తనిఖీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్నికల నియమావళి ప్రకారం జిల్లా చెక్ పోస్టుల వద్ద ముమ్మర తనిఖీలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అక్రమంగా ఎవరైన ఆధారాలు లేకుండా నగదు, మధ్యం , ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే వస్తువులు, మాదక ద్రవ్యాల రవాణాను అరికట్టేందుకు జిల్లా పోలీ శాఖ ప్రతిష్టమైన చర్యలు చేపట్టిందన్నారు. చెక్ పోస్టుల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది 24 గంటలు విధులు నిర్వహిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వచ్చిపోయే వాహనాలను క్షుణంగా పరిశీలిస్తూ తనిఖీలు చేయాలని తెలిపారు. అనంతరం తనిఖీ వివరాలను విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

# మందకృష్ణను మర్యాదపూర్వకంగా కలిసిన ఆరూరి

ప్రజాపక్షం/హన్మకొండటౌన్ : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగను వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ.. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో భారత ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో బీజేపీ టికెట్ నుంచి వరంగల్ ఎంపీ అభ్యర్థిగా ఆరూరి రమేశ్‌ను వరంగల్ ప్రజానీకం అత్యధిక మెజార్టీతో గెలిపించి ఎస్సీ వర్గీకరణకు సహకరించాలని కోరారు.

# ఒకే గ్రామంలో నలుగురి అంత్యక్రియలు

ప్రజాపక్షం/పాపన్నపేట: ఇంట్లో శుభకార్యం జరగవలసిన రోజున అన్యుహంగా ఆ శుభం జరగడంతో పూర్తిగా బాచారం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. పెళ్లి వేడుకల్లో భాగంగా బుధవారం పెళ్లికూతురు తీసుకురావడానికి వెళ్లిన బంధువులు, కులస్తులు ట్రాక్టర్ లో బయలుదేరగా మార్గమధ్యంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడి ముగ్గురు మృతి చెందారు. 20 మంది గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. దీనితో పెళ్లి కుమారుడైన రమేష్ తాత సొంగ పెంటయ్య (60) మనస్థాపానికి గురై గురువారం ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని ఆచారంలో చోటుచేసుకుంది. బాచారం గ్రామానికి చెందిన సొంగ రమేష్ కు సంగారెడ్డి జిల్లా ఆందోల్ కు చెందిన పూజారి యాదయ్య కుమార్తెతో వివాహం కుదిరింది. వీరి పెళ్లి గురువారం పెళ్లి కుమారుడైన బాచారంలో వివాహం జరగవలసి ఉండేది. వివాహం కోసం వచ్చిన బంధువులు, కన్నీరు మున్నీరై అంత్యక్రియలో పాల్గొన్నారు. పెంటయ్యకు ఒక్కరే కుమార్తె ఉండడంతో గ్రామంలోనే అల్లుడిని ఇల్లరికం తెచ్చుకున్నాడు. వారికి ఇద్దరు కుమారులు పెళ్లి కొడుకు రమేష్ తో పాటు అతనికి తమ్ముడు ఉన్నాడు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకున్నారు.

ఒకే గ్రామంలో నలుగురి అంత్యక్రియలు

పెళ్లికూతురును తీసుకురావడానికి వెళ్లిన ట్రాక్టర్ బోల్తా పడగా పెళ్లి కుమారుడి బంధువులు ఆగమ్మ 42 బూదెమ్మ 52 జిట్టిగారి సంగమ్మ 45 మృతిచెందగా మనబడి పెళ్లి ఆగిపోయిందని అతని తాత సొంగ పెంటయ్య 65 ఆత్మహత్య చేసుకోగా గురువారం సాయంత్రం బాచారంలో నలుగురి అంత్యక్రియలు నిర్వహించడంతో బాచారం గ్రామం మొత్తం శోకసాంద్రంలో మునిగిపోయింది. బుధవారం రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందిన వార్త తెలిసిన నుండి గ్రామంలో ఏ ఒక్క ఇంట్లో పొయ్యి ముట్టించలేదు కదా ఏ ఒక్కరిని పలకరించిన విషాదగాదే కనిపించింది. వీరి అంత్యక్రియలలో మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, మైనంపల్లి హనుమంతరావు పాల్గొని మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు.



# బిజెపిలో చేరిన ఉమాకాంత్, భూమన్న బృందం

ప్రజాపక్షం/జహీరాబాద్: సబ్బండ వర్గాల ప్రజల సంక్షేమం కోసం మోదీ గత పది సం రాలుగా విశేషంగా కృషి చేస్తున్నారని, దేశ ప్రజల విస్తృత ప్రయోజనాల అదృష్టం దేశంలో మరోసారి భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం గెలవాల్సిన అవసరం ఉందని, జహీరాబాద్ బిజెపి ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ అన్నారు. బుధవారం సంగారెడ్డి జిల్లా శాసనసభ పరిధి ఝరా సంగం మండలంలోని ఎల్గోయి గ్రామంలో మాజీ సిడిసి చైర్మన్ ఉమాకాంత్ పాటిల్, నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు గొట్టిగర్ పల్లి భూమన్న బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి బీజేపీ ఎంపీ అభ్యర్థి బిబి పాటిల్ సమక్షంలో తన అనుచరులతో వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు సుమారు 200 మంది కార్యకర్తలతో బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా సమావేశంలో ఎంపీ అభ్యర్థి బిబి పాటిల్ మాట్లాడుతూ గత పది సంరాలుగా జహీరాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని, గత పదేళ్లలో జహీరాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్నానని, ప్రతీ ఒక్క కార్యకర్త బూత్ స్థాయిలో పనిచేసి ప్రజలను తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకునేలా చైతన్యవంతం చేసి మోదీ గొప్పతనాన్ని ప్రజలకు తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ జనార్ధన్ రెడ్డి, ఎంపిటిసి దేశెట్టి పాటిల్, సీనియర్ నాయకులు కొత్తకాపు గోవర్ధన్ రెడ్డి, పాండురంగ రెడ్డి న్యాయవాది, ఝరాసంగం అధ్యక్షుడు బంటు విశ్వనాథ్, జహీరాబాద్ మండల అధ్యక్షుడు దుర్గయ్య, పట్టణ అధ్యక్షుడు మఠం విశ్వనాథ్ స్వామి, మొగుడం పల్లి అధ్యక్షుడు శ్రీకాంత్, కోహిర్ అధ్యక్షుడు వైజ్యనాథ్, న్యాల్కల్ అధ్యక్షుడు ఓంకార్ యాదవ్, నాయకులు విశ్వనాథ్ యాదవ్, మల్లికార్జున్ పాటిల్, ఎల్లారెడ్డి గొట్టిగర్ పల్లి, తదితరులు పాల్గొన్నారు.



# రంజాన్ తోఫాలను అధికారులే పంపిణీ చేయాలి..

ప్రజాపక్షం/సిద్దిపేటఅర్బన్: ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ప్రజాప్రతినిధులు,పార్టీల నాయకులు కాకుండా ప్రభుత్వ అధికారులే ముస్లిం ప్రజలకు రంజాన్ పండుగ తోఫాలను అందించాలని సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అత్తుఇమామ్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఓట్లు దండుకునేందుకు బిఆర్ఎస్ నాయకులు గుట్టు చప్పుడు కాకుండా ముస్లిం ప్రజలకు రంజాన్ తోఫాలను పంపిణీ చేస్తున్నారని,ఎన్నికల అధికారులు అడ్డుకుని వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. రంజాన్ తోఫాలను సిద్దిపేట పట్టణంలో మున్సిపల్ అధికారులు,గ్రామాలలో స్పెషల్ ఆధికారులు,పంచాయితీ అధికారులు ముస్లిం ప్రజలకు పంపిణీ చేయాలని సూచించారు. తంజీమ్ నాయకులు బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఫోటోలు పెట్టి టోకెన్లు పంపిణీ చేస్తున్నారని,ప్రజలకు పంజాన్ తోఫాలు అందించడంలో మేము వ్యతిరేకం కాదని వాటిని బిఆర్ఎస్ నాయకులు అందించడమే తప్పుగా భావిస్తున్నామని అన్నారు. ఇకనైనా ఎన్నికల అధికారులు దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గయాజుద్దీన్,రషద్,అనిల్,చోటు తదితరులు పాల్గొన్నారు.



# బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన జనార్ధన్‌రెడ్డి

ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి : సిద్దిపేట బార్ ఆసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్ జనర్ధాన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మంతురి సత్యనారాయణ ఎన్నికైనారు. న్యాయవాదుల సంఘం రాష్ట్ర బార్ కౌన్సిల్ ఆదేశానుసారం సిద్దిపేట బార్ కౌన్సిల్ ఎన్నికలు గురువారం సాయంత్రం నిర్వహించారు. సిద్దిపేట బార్ కౌన్సిల్ ఎన్నికవు ఉత్కంఠ భరితంగా జరిగాయి. ఉపాధ్యక్షులుగా మహేశ్, సంయుక్త కార్యదర్శిగా ఎన్, వెంకటచారి, కోశాధికారి బాబు, క్రీడలు, సాంస్కృతిక కార్యదర్శిగా సిహెచ్. రామకృష్ణలు ఎన్నికైనారు. ఈసందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా నూతంగా ఎన్నికైన జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. తన విజయానికి సహకరించిన న్యాయవాదుకు పేరు,పేరున కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల అధికారిగా బాపురావు, శివాజీ గణేశ్, కర్రోళ్ల శ్రీనివాస్‌లు వ్యవహరించారు. సీనియర్, జూనియర్ న్యాయవాదులు ఉత్సహాంగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు.




# ప్రజలను తప్పదోవ పట్టిస్తున్న బిఆర్ఎస్ నాయకులు..

ప్రజాపక్షం/బెజ్జంకి: కాంగ్రెస్ ప్రభుత్వం పై బీఆర్ఎస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని కాంగ్రెస్ సోషల్ మీడియా విభాగం సభ్యులు దోనె వెంకటేశ్వర్ రావు,మెట్ట నాగరాజు,మానాల రవిలు గురువారం తెలిపారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాభిప్రాయానికి వ్యతిరేఖంగా బెజ్జంకి మండలాన్ని కరీంనగర్ జిల్లా నుండి వేరుచేసి సిద్దిపేటలో కలిపారని అంతేకాకుండా ఇక్కడి వనరులను దోచుకున్నారని అన్నారు.కమీషన్లకు పాల్పడుతూ నాణ్యత లేని ప్రాజెక్టులు చేపట్టడం వల్లే నేడు పంటలు ఎండిపోవడానికి కారణమని అన్నారు.రెండేళ్ల క్రితం మంజూరైనా నిధులతో ఇప్పటి వరకు ఎందుకు అభివృద్ధి పనులను పూర్తి చేయలేదని ప్రశ్నించారు.ఇథనాల్ ఫ్యాక్టరీలకు టి.ఎస్.ఐ.పాస్ ద్వారా అనుమతులను ఎవరిచ్చారో తెలుపాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు పూర్తి విశ్వాసం ఉందని అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను అందిస్తుందని అన్నారు.



# పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. అధిష్టానం భువనగిరి పార్లమెంట్‌కు చామల కిరన్‌కుమార్‌రెడ్డి పేరు ప్రకటించినందున నాయకులు, కార్యకర్తలు అంతా కష్టపడి పనిచేసి భారీ మెజార్టీలో గెలిపించాలని పిలుపునిచ్చారు. గురువారం జిల్లా పార్టీ కార్యాలయంలో ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వయించారు. ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ చామల కిరన్‌కుమార్‌రెడ్డి గత బిఆర్ఎస్ అక్రమాలు, అవినీతిపై ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటం చేశాడన్నారు. బిఆర్ఎస్ ఎంత అహంకారపూరితంగా వ్యవహరించిందో అందరికి తెలుసుని, అందుకే అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించగా పార్లీమెంట్ ఎన్నికల్లోనూ ఓడించాలన్నారు. ప్రజలంతా బిఆర్ఎస్ మోసాల్ని గమనించాలని, చివరకు పోన్ ట్యాపింగ్‌లకు పాల్పడి వ్యక్తిగత స్వేచ్ఛను సైతం లాక్కున్నారన్నారు. ఓటమి పాలైనప్పటికీ అనేక అవాక్కులు, చవాక్కులు పలుకుతూ ప్రజల్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీలు అమలు చేయడం జరిగిందని, మహిళలు, రైతులు, యువత, నిరుద్యోగులు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. తెలంగాణలో 14 పార్లమెంట్ సీట్లు గెలవడం ఖామని, భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలుస్తుందన్నారు.

**కాంగ్రెస్‌లో భారీగా చేరికలు**

కాంగ్రెస్ చేపడుతున్న అభివృద్ధిని చూసి భారీ సంఖ్యలో పార్టీలో చేరుతున్నారని, ఇప్పటికే పలువురు చేరగా గురువారం సుమారు 200 మంది బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరారన్నారు. పెద్ద రాంచర్ల మాజీ సర్పంచ్ వల్లాల మల్లేశం, ఎల్లంల గ్రామానికి చెందిన జనగామ బీరేందర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ అరవింద్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు ఎండి రహీం వార్డు మెంబర్లు పల్లె వెంకటేష్, జనగామ మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు ఒడ లక్ష్మి వెంకటేష్, కొతం వెంకటేష్, బిర్రు మధు, అందే సత్యనారాయణ, సబ్బాని పరమేష్ తదితరులు ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, చెంచారపు బుచ్చిరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి, మండల ఇంఛార్జీ లింగాల నర్సిరెడ్డి, సుంకరి శ్రీనివాస్‌రెడ్డి, పిఎసిఎస్ ఛైర్మన్ నిమ్మతి మహేందర్ రెడ్డి, వంగాల మల్లారెడ్డి, మేడ శ్రీనివాస్, జక్కుల వేణుమాధవ్, ఉమాపతిరెడ్డి, బొట్ల నర్సింగరావు, బడికే కిష్టస్వామి, గొలుసుల దుర్గేష్, మారబోయిన ప్రకాష్ తదితరులు పాల్గొన్నారుపాల్గొన్నారు.



## కొమ్మాల లక్ష్మీనర్సింహస్వామి హుండీ లెక్కింపు



**ప్రజాపక్షం/గీసుకొండ:** మండలంలోని కొమ్మాల లక్ష్మీనర్సింహస్వామి జాతరకు సంబంధించిన హుండీలను గురువారం దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో లెక్కించారు. ఈ లెక్కింపులో రూ. 7,24,393 ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఈనెల 17 నుంచి లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కాగా హోలీ సందర్భంగా ఈనెల 25న వైభవంగా జాతర జరిగింది. దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో గురువారం 10 హుండీలను తెరిచి లెక్కించారు. కాగా శుక్రవారం స్వామివారి రథోత్సవ కార్యక్రమం వైభవంగా జరుగనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేకాధికారి ప్రసాద్, ఈవో శేషగిరి, ఎంపీపీ బీమగాని సౌజన్య, వ్యవస్థాపక ధర్మకర్త చక్రవర్తుల శ్రీనివాసాచార్యులు, కాంగ్రెస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి చాడ కొమురారెడ్డి, ఎస్సై వెంకన్న, ఎంపీటీసీ గోపాల్, ఉత్సవ కమిటీ సభ్యులు, అర్చకులు రామాచార్యులు, విష్ణు, ఫణి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు



**ప్రజాపక్షం/నర్సాపూర్ :** కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి నీలం మధు గురువారం నర్సాపూర్ వచ్చిన సందర్భంగా పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమన్న గారి రవీందర్ రెడ్డి లు నీలం మధుకు పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ గుప్తా, సురేష్ నాయక్, మల్లేశం, అశోక్, మణిదీప్, మల్లేష్ యాదవ్, శ్రీశైలం యాదవ్ పాల్గొన్నారు.

## ఆపదలో ఆదుకునే నేస్తం కౌన్సిలర్ పూర్ణా చారి

**ప్రజాపక్షం/పరకాల :** పరకాల పట్టణానికి చెందిన తొమ్మిదో వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణా చారి ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో ముందుంటారు. పరకాల పట్టణం పదవ వార్డు మాదారం కాలనీకి చెందిన సూదమల్ల స్వప్న, 20వ వార్డుకు చెందిన బండారు కన్నయ్య ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాలకు గురువారం రోజు పరకాల తొమ్మిదో వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణా చారి బియ్యంతో పాటు ఆర్థిక సహాయాన్ని అందించి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎవరైనా ఆపదలో ఉంటే ఆదుకునే ఆపద్బాంధవుడు బెజ్జంకి పూర్ణా చారి అని పలువురు అభినందించారు

## దత్తగిరి ఆశ్రమంల్తో బిబి పాటిల్ ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం/జహీరాబాద్:** సంగరెడ్డి జిల్లా శాసనసభ పరిధి ఝరసంగం మండలంలోని బర్దిపూర్ గ్రామంలో గల దత్తగిరి ఆశ్రమంలో బుధవారం రాత్రి జహీరాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి బిబి పాటిల్ ప్రత్యేక పూజలు చేశారు. ఎంపీ బిబి పాటిల్ కు దత్తగిరి జగద్గురు స్వామి దేవాలయంలో ఆలయ నిర్వాహకులు జ్ఞపికతో సత్కరించారు. అనంతరం ఎంపీ బిబి పాటిల్ ని వేద పాఠశాల విద్యార్థులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ దత్తగిరి జగద్గురు స్వామి ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సుఖ సంతోషలతో ఉండాలని, స్వామి వారి ఆశీస్సులతో దేశం సుభిక్షంగా ఉండి రైతులందరు పాడి పంటలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా బిజెపి నాయకులు, గుంజేటి ఎంపిటిసి బొమ్మ దేశెట్టి పాటిల్, నారాయణ్ ఖేడ్ మాజీ మార్కెట్ చైర్మన్ బిడెకన్న హన్మంతు, ప్రముఖ న్యాయవాది పాండురంగ రెడ్డి, సీనియర్ నాయకులు అశోక్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నుంచి బీజేపీలో చేరికలు



**ప్రజాపక్షం/హన్మకొండ :** జఫర్‌గడ్ మండలం వడ్డెగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నుంచి పలువురు మండల బీజేపీ అధ్యక్షుడు కోరుకొప్పుల నగేష్‌గౌడ్ ఆధ్వర్యంలో హన్మకొండలోని వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్ ఇంటిలో బీజేపీలో చేరారు. వీరికి ఆరూరి రమేశ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆరూరి రమేశ్ మాట్లాడుతూ.. మోదీ నాయకత్వంలో వరంగల్ పార్లమెంటు అభ్యర్థిగా నాకు జిల్లా ప్రజానీకానికి సేవ చేసే అవకాశం దొరకడం అదృష్టంగా భావిస్తున్నానని రానున్న పార్లమెంటు ఎన్నికల్లో పార్టీ శ్రేణులు అహర్నిశలు నా గెలుపు కోసం కృషి చేయాలని పార్టీ కార్యకర్తలను, నన్ను నమ్ముకున్న అందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. పార్టీలో చేరిన వారిలో బొడ్డు అశ్విని, విజయరాణి, రాణి, రంగమ్మ, అంబిక, రేణుక, శోభ, పద్మ, శాంత, రాజు ఉన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు తిరుపతిగౌడ్, మాజీ మండలాధ్యక్షుడు సురేష్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శులు రమేశ్, రాజు, దళిత మోర్చా మండలాధ్యక్షుడు శ్రీను, మండల ఉపాధ్యక్షుడు అరవింద్, ఓబీసీ మండల మోర్చా శ్రీనివాస్‌గౌడ్, బీజేవైఎం మాజీ మంలాధ్యక్షుడు లోకేష్‌గౌడ్, సోషల్ మీడియా గణేష్‌గౌడ్, గీత సెల్ కన్వీనర్ రామరాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రంగ రంగ వైభవంగా ఎర్రగట్టు జాతర



**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** గ్రేటర్ వరంగల్ 1వ డివిజన్‌లోని ఎర్రగట్టు గుట్ట ప్రాంతంలో ఉన్న ఎర్రగట్టు జాతర 4వ వైభవంగా జరిగింది. ఎర్రగట్టు వెంకటేశ్వరస్వామికి విశేష పూజ, కుంకుమార్చన హారతి, ప్రసాద వితరణ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి కిషన్‌రావు 14 మంది ఆలయ ధర్మకర్తల సమక్షంలో ఆలయ పూజారులు వేదాంతం పార్థసారథి ఆచార్యులు, ఆరుట్ల శ్రీనాథ ఆచార్యులు వేమమంత్రాల నడుమ భక్తి ప్రవత్తులతో శ్రీనివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. గురువారం ఎర్రగట్టు దేవస్థాన మాజీ ఛైర్మన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు చింతల లక్ష్మణ్ యాదవ్ కుటుంబ సభ్యులతో వెంకన్నను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి కిషన్‌రావు, ఉత్సవ కమిటీ సభ్యులు ఆర్ఎల్‌పి వెంకటస్వామి, వింజమూరు రమణ, వేల్పుల సదానందం, శ్రీనివాస్, కనపర్తి కిరణ్, పెద్దమ్మ సురేష్, జన్ను శైలజ, సరోత్తమరెడ్డి, అల్లం సాయి చరణ్ పటేల్, పెనుగుల అశోక్‌కుమార్, సంఘాల ప్రశాంత్‌కుమార్, చల్ల సుమంత్ యాదవ్, అటికం శ్రీనివాస్‌గౌడ్, ఆలయ సిబ్బంది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రొజెక్టర్, కుట్టు మిషన్ల పంపిణీ



**ప్రజాపక్షం/సంగెం:** మండలంలోని కాపులకనపర్తి గ్రామంలో లయన్స్ క్లబ్ హన్మకొండి వారి ఆధ్వర్యంలో రూ. ఒక లక్ష విలువ గల ప్రొజెక్టర్‌ను ప్రభుత్వ పాఠశాలకు అందచేశారు. ఇందులో సిస్టమ్ మౌస్‌లు, ఆన్‌లైన్ ద్వారా చదువుకొని విద్యార్థులు తమ భవిష్యత్‌లో అన్ని రంగాల్లో రాణించాలన్నారు. దీంతో పాటు 11 మంది మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు, సర్టిఫికెట్లు అందచేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సర్ఫరోద్దీన్, రమేశ్, గవర్నర్ ఎన్. వెంకటేశ్వర్‌రావు, పీడీజీ ప్రొఫెసర్ గోపాల్‌రెడ్డి, ఆర్‌సీకే సుబ్రాక్, నిర్మల, సెర్ప్ డీఆర్‌డీఏ ఏపీఎం కిషన్, సెర్ప్ డీఆర్‌డీఏ సీసీ సురేష్, రామచంద్రరావు, శ్రీనివాసరావు, మహేందర్‌రెడ్డి, ప్రొఫెసర్ ఎస్‌ఎంరెడ్డి, వెంకటనరసింహ, సత్యనారాయణ, మనోహన్‌రావు, సత్యనారాయణరావు, తేజ, మమత, మహిళలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షునిగా ఏలియా



**ప్రజాపక్షం/సంగెం:** మండల కేంద్రానికి చెందిన మెట్టుపల్లి ఏలియా కాంగ్రెస్ వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షునిగా నియామితులయ్యారు. వరంగల్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెంకటయ్య నియామక పత్రాన్ని జారీ చేయగా ఆ పత్రాన్ని గురువారం హన్మకొండలోని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు చేతుల మీదుగా ఏలియా అందుకున్నారు. ఈ సందర్భంగా ఏలియా మాట్లాడుతూ.. నాకు ఈ పదవి మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు, స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డితోపాటు మరికొంత మంది కాంగ్రెస్ నాయకుల ఆశీస్సులతో వచ్చిందన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం నా వంతు కృషి చేస్తానన్నారు.

# గర్భిణీలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** గర్భిణీ స్త్రీలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వర్ధన్నపేట ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ నరసింహస్వామి అన్నారు. గురువారం ఆసుపత్రికి వస్తున్న గర్భిణీ స్త్రీలతో వారు మాట్లాడుతూ గర్భిణీ )లు తమ ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఆరోగ్యమైన శిశువు కొరకు అన్ని కలిసిన పౌష్టికాహారము,ఎక్కువపాలు, పండ్లు, ఆకుకూరలు, పప్పు, మాంసము, చేపలు తీసుకోవాలన్నారు. మొదటి ఆరు నెలలు నెలకొకసారి, ఏడు ఎనిమిది నెలల్లో నెలకు రెండు సార్లు, తొమ్మిదోనెలలో వారానికొకసారి వైద్యపరీక్షలు తప్పనిసరి చేయించుకోవాలన్నారు. సొంతముగా మందులు వాడడము, ఎక్సరేలు తీసుకోవద్దని తెలిపారు. ఎత్తు మడమల చెప్పులు వాడడం మంచిది కాదని సూచించారు. గర్భం ధరించిన స్త్రీలు నిత్యం సంతోషంగా, ఆనందంగా ఉండాలి సూచించారు. దీంతో పుట్టబోయే శిశువు ఆరోగ్యకరంగా ఉంటుందని వివరించారు. మొదటి మూడునెలలు, చివరి నెలలో దూరప్రయాణాలు, కారు స్కూటరు నడపడము, మంచిది కాదని అన్నారు. రాత్రులు 810 గంటలు, పగలు 1 గంట నిద్ర లేదా విశ్రాంతి తప్పనిసరి తీసుకోవాలన్నారు. నిద్రించే సమయంలో ఒక ప్రక్కకు, వీలైతే ఎడమ వైపు తిరిగి పడుకోవాలనీ తెలిపారు. స్త్రీలు గర్భము దాల్చిన మూడు మాసముల తరువాత, ప్రసవించిన మూడు మాసముల వరకు యోగ, విద్యను అభ్యసించి రాదని తెలిపారు. ఉదయము నడవడం మంచిదన్నారు. రక్తస్రావము, ఉమ్మనీరు పోవడము, శిశువు కదలిక తగ్గినట్లు అనిపించినప్పుడు,



కడుపు నొప్పి వచ్చినా డాక్టర్ ను తప్పనిసరి సూచనలు సలహాలు తీసుకోవాలని అవసరమైతే మందులు వాడాలని వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ నరసింహస్వామి తెలిపారు.

## మల్లికార్జున స్వామి హుండీ ఆదాయం రూ.1,21,21,396

**ప్రజాపక్షం/వర్ధన్నపేట:** హనుమకొండ జిల్లా ఐనవోలు మండలంలోని మల్లికార్జున స్వామి దేవాలయంలో గురువారం ఉండి లెక్కించటం జరిగిందని ఆలయ అధికారి అద్దంకి నాగేశ్వరరావు తెలిపారు. ఆదాయ వివరాలు తెలుపుతూ తేది.23.02.2024 నుండి తేది.28.03.2024 వరకు 34 రోజులకుగాను రూ.27,74,129/ హుండీ ద్వారా రాగా వివిధ టికెట్స్ ద్వారా ఆదాయం రూ.93,47,267/ వచ్చినట్లు తెలిపారు. మొత్తం రూ.1,21,21,396/ టికెట్స్,హుండీ కలిపి మిశ్రమ వెండి,బంగారం తిరిగి హుండీలో తిరిగి వేసేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు, దేవాదాయ శాఖ,వరంగల్ డివిజనల్ పరిశీలకులు జి. సంజీవ రెడ్డి, ఐనవోలు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ యం.మల్లయ్య, ఐనవోలు పోలీస్ స్టేషన్, హెడ్ కానిస్టేబుల్ రఘునరెడ్డి, కానిస్టేబుల్ వి.రాజు,శ్రీ లక్ష్మి వేంకటేశ్వర సేవ సమితి సభ్యులు మహబూబాబాద్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో కేజీబీవీ ఉపాధ్యాయురాలు మృతి



**ప్రజాపక్షం/తరిగొప్పుల:** మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో సైన్స్ టీచర్గా విధులు నిర్వహిస్తున్న అరుణ జ్యోతి నర్మెట మండలంలోని గుంటూరు పల్లె స్టేజి వద్ద గురువారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. రోజువారి విధులలో భాగంగా తన ద్విచక్రవాహనంపై జనగామ నుండి పాఠశాలకు వస్తున్న క్రమంలో నర్మెట మండలంలోని గుంటూరుపల్లె స్టేజి వద్ద ద్విచక్రవాహనం అదుపుతప్పి కింద పడడంతో తలకు బలమైన గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం మెరుగైన వైద్యంకోసం హైధరాబాద్కు తరలిస్తున్న క్రమంలో అరుణజ్యోతి మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## బార్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నికలు

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ జిల్లా భూపాల్ పల్లి కేంద్రంలోని కోర్టు ప్రాంగంలో బార్ అసోసియేషన్ ఎన్నిక ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు హోరాహోరీగా జరిగాయి. ఈ ఎన్నికల్లో 70 మంది బార్ అసోసియేషన్ న్యాయవాదులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల ఫలితాలను



ఎన్నికల అధికారి అధికారి అబ్దుల్ కలాం ఫలితాల వెల్లడించారు. ఈ ఎన్నికల్లో అధ్యక్ష పదవికి ముగ్గురు, కార్యదర్శి పదవికి ముగ్గురు, సహాయ కార్యదర్శి నలుగురు పోటీ పడడంతో హోరాహోరి పోటీలో భూపాలపల్లి జిల్లా నూతన బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కూనూరు సురేష్ కుమార్, సెక్రెటరీగా వల్ల మహేందర్ లను గెలుపొందారు. నూతనంగా గెలిచిన అధ్యక్ష, కార్యదర్శులు బార్ అసోసియేషన్ కోర్టు ఆవరణంలో న్యాయవాదులంతా ఆనంద ఉత్సవంలో సంబరాలు నిర్వహించారు.

## వినయ్ కుమార్ రెడ్డి ట్రస్ట్ సేవలు వెలకట్టలేనివి

**ప్రజాపక్షం/మంగపేట:** మంగపేట మండలంలో అఖినపెల్లి మల్లారం గ్రామనికి చెందిన నాసిరెడ్డి వినయ్ కుమార్ రెడ్డి ట్రస్ట్ సేవలు వెలకట్టలేనివని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు. గురువారం ఆయన మండలంలోని అకినేపల్లి మల్లారం గ్రామంలో రైతు భవనంలో వినయ్ కుమార్ రెడ్డి ట్రస్ట్ ఏర్పాటు చేసిన శీతల చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ వేసవి ఉష్ణోగ్రతలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని వేసవి తాపం నుండి దాహం తీరేలా శీతల చలివేంద్ర కేంద్రాన్ని ఏర్పాటు చేసిన వినయ్ కుమార్ రెడ్డి, ట్రస్టు ప్రెసిడెంట్ నాసిరెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, అభినందనీయుడు అని ఆయన సేవలను సాంబశివరెడ్డి కొనియాడారు. జిల్లా సరిహద్దు జంట గ్రామాలైన ఆకినేపల్లి మల్లారం టీ కొత్తగూడెం ప్రజలు ఈ శీతల చలివేంద్రం కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ డైరెక్టర్ నాసిరెడ్డి భార్గవ్ రెడ్డి నాగిరెడ్డి అచ్చమ్మ కృష్ణారెడ్డి పాడి దామోదర్ రెడ్డి దాట్ల శ్రీనివాసరాజు కాట్రగడ్డ రవీంద్రనాథ్, స్థానిక గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన డిఎంహెచ్వో

**ప్రజాపక్షం/స్టేషన్ ఘనపూర్:** జనగామ జిల్లా నూతన డిఎంహెచ్వో గా పదవి బాధ్యతలు చేపట్టిన డాక్టర్ హరీష్ రాజ్ గురువారం స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని ఉన్నత శ్రేణి ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య మహిళ ప్రోగ్రాం గురుంచి ఒపీ, ఐపి వివరాలు, ప్రసూతి వసతి, డీపీఎల్ క్యాంపు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్ ల గురించి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో శుభ్రత, పరిశుభ్రత ఎలా ఉండాలో గర్భిణీ లకు పరీక్షలు నిర్వహించడం, చిన్నపిల్లలకు ఆరోగ్య సేవలు ఎలా అందించాలో సిబ్బందికి వివరించారు. పీహెచ్ సీ, సీహెచ్సీల వారి వారి విధులగురించి తెలియజేశారు. వైద్య విధాన పరిషత్ జిల్లా అధికారులతో సీహెచ్ సీలో



ఒకసారి మీటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డా॥ జనార్దన్, డా॥ సంధ్యా, డా॥ ప్రసన్న కృష్ణ, డీజీవో డా॥ రజని, డిడి వీరంజనేయులు, సీహెచ్ వో సాంబయ్య, హెచ్ఈ ప్రభాకర్, ఆసుపత్రి వైద్య సిబ్బంది, ఎస్ఎన్ఎస్, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండలంలోని బమ్మెర గ్రామానికి చెందిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ సోదరుడు రాపాక వెంకటేశ్వర్లుఅరుణల కుమారుడు శ్రీకాంత్, అనంతుల సుజాతసోమన్న దంపతుల కూతురు స్పందనల వివాహానికి గురువారం మండల కేంద్రంలోని మాంగళ్ల గార్డెన్లో జరుగగా ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆమె వెంట మండలాల పార్టి అద్యక్షులు సురేష్ నాయక్, నల్ల శ్రీరాములు, రాజేష్ నాయక్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు జలగం కుమార్, యాక సోమయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు భాస్కర్, యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, నాయకులు రమేష్, ఐలేష్, అశోక్, తదితరులున్నారు.

## జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు తోకల సింధు

**ప్రజాపక్షం/స్టేషన్ ఘనపూర్:** ఈ నెల 2,3,4 తేదీలలో సూర్యాపేట జిల్లా చింతలపల్లి గ్రామం లో జరిగినటువంటి రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలలో రఘునాదపల్లి మండలం కుర్చపల్లి గ్రామానికి చెందిన తోకల సింధు ఉత్తమ ప్రతిభ కనబర్చిజాతీయ స్థాయికి ఎంపిక కావడం జరిగింది. ఆమె ఈ నెల 30 నుంచి ఏప్రిల్ 2వరకు బీహార్ రాష్ట్రంలోని పట్నా లో జరిగే జాతీయ స్థాయికబడ్డీ క్రీడలో పాల్గొంటుందని జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పోగుల సారంగపాణి తెలిపారు.గురువారం స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన తోకల సింధు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక కావడం హర్షణీయమన్నారు. ఈ సందర్భంగా కబడ్డీ అసోసియేషన్ జిల్లా చైర్మన్ వై. కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి తోటకూరి గట్టయ్య, సహాయ కార్యదర్శి తోటకూరి వెంటేశ్వర్లు, ఆఫీసియల్స్ అన్నెపు కుమార్, సుధాకర్, మహేష్ లు సింధును అభినందించారు.



## ఎన్నికల నిబంధనలు పాటించేలా చర్యలు

**కమలాపూర్, ప్రజాపక్షం:** త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా పోలీసులకు సహకరించాలని కమలాపూర్ మండల ప్రజలకు కాజీపేట ఏసిపి పుప్పాల తిరుమల్ విజ్ఞప్తి చేశారు. పార్లమెంట్, లోక్ సభ ఎన్నికల దృష్ట్యా ఏసిపి తిరుమల్, కమలాపూర్ సిఐ ఈ. హరికృష్ణ, పోలీస్ సిబ్బందితో కలిసి కమలాపూర్, ఉప్పల్, కన్నూరు గ్రామాలలోని పోలింగ్ స్టేషన్లను సందర్శించి కాంపౌండ్ వాల్స్, గేట్, నీటి సౌకర్యం, మరుగుదొడ్లు, ఎలక్ట్రీషన్ వంటి అనేక సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వైసిపి మాట్లాడుతూ.... ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ప్రజలతో పాటు ఆయా పార్టీల నాయకులు కూడా సహకరించాలని కోరారు. ఎన్నికల నియమ




నిబంధనలు పాటించని యెడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీసుల బందోబస్తు కట్టుదిట్టంగా ఏర్పాటు చేస్తున్నామని ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. అదే విధంగా కన్నూరు గ్రామంలోని అంగన్వాడీ సెంటర్ ను సందర్శించి నిర్వాహకులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు.

## ఘనంగా శ్రీ నాగులమ్మ కు సుంకు పండగ

**ప్రజాపక్షం/మంగపేట:** మంగపేట మండలం వాగొడ్డు గూడెం గ్రామంలో వెలిసిన శ్రీ నాగులమ్మ అమ్మవారికి సుంకు పండగ ను 3 వ రోజు అయినా గురువారం రోజున ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం లో భాగంగా గురువారం ఉదయం శ్రీ నాగులమ్మ మణి రూపం లో కొలువున్న గండోర్రే గుట్ట ప్రాంతానికి చేరుకున్న పూజారులు అమ్మవారికి సంబంధించిన పడ( గుహ) వద్ద పసుపు కుంకుమ లతో అలంకరించి పూజలు చేసారు. అనంతరం పాలయిగూడెం వద్ద ఉన్న గోదావరి నదికి డోలు వాయిద్యాల నడుమ శ్రీ నాగులమ్మ అమ్మవారికి సంబంధించిన ఏల్పుల జెండాలను తీసుకు వెళ్లి గోదావరి నది ప్రవహించే అంచున ఏడు జలకం బావులను (చెలిమె) లను ఏర్పరిచి పసుపు కుంకుమ మరియు వివిధ పుష్పాలతో, పత్రాలతో పూజారులు పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణ స్వామిజీ ఆధ్వర్యంలో నిర్వహించగా పూజారులు, వడ్డెలు బాడిశ నాగరమేష్, మడకం లక్ష్మయ్య, ఆదివాసీ కుల పెద్దలు కుర్సం విష్ణు మూర్తి, మడకం రాజేశ్వర్ రావు, కోర్స ముసలయ్య, కారం సాంబయ్య, మడకం రమేష్, కుర్సం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేతకాని జాతిని కించపరిచిన కుమారస్వామి క్షమాపణ చెప్పాలి

**ప్రజాపక్షం/మంగపేట :** ములుగు జిల్లా మంగపేట మండలంలో నేతకాని మహర్ హక్కుల పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో కుల సంఘం సమావేశం జిల్లా ప్రధాన కార్యదర్శి జాడి రాంబాబు అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు దిగొండ కాంతారావు పాల్గొని మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో గుమ్మడి కుమారస్వామి అనే అతను నేతకాని కులానికి చరిత్ర ఎక్కడిది నీతి జాతి లేని కులమని మీకు చరిత్ర ఎక్కడిది అని మాట్లాడడం దారుణమని మా జాతిని కించపరిచిన కుమారస్వామి వెంటనే నేతకాని కులస్తులకు క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో మా నిరసనలకు గురికాక తప్పదు ఇప్పటికైనా నీ మాటలను వెనక్కి తీసుకోవాలని బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చప్పిడి వెంకటేశ్వర్లు జిల్లా ఉపాధ్యక్షులు పూసల నరసింహారావు, జిల్లా ప్రచార కార్యదర్శి దుర్గం నరసింహారావు, జిల్లా నాయకులు చెన్నూరు సాంబయ్య, జాడి ప్రసాద్, దిగొండ బాబు, తిమ్మంపేట గ్రామ కమిటీ అధ్యక్షులు దుర్గం బిక్షపతి, యువత అధ్యక్షులు చల్లూరి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

